www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 28 జనవరి 2024
7
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నేడు యుఇసిడబ్ల్యుయు రాష్ట్ర రెండో మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు :యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఆసంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డి.సూరిబాబు శనివారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఎపి ట్రాన్స్‌కో, ఎపి డిస్కం, ఎపి జెన్కోల నుంచి 400మంది ప్రతినిధులు మహాసభకు హాజరవుతున్నట్లు తెలిపారు. నగరంలోని డాక్టర్ జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటలకు జెండా ఆవిష్కరణతో మహాసభ ప్రారంభమవుతుందన్నారు.ముఖ్య అతిథులుగా ఈపీ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు టి.జయశంకర్, సిఐ టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్‌కె ముజ్‌ఫర్ అహ్మద్, సిఐటియు కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ఆహ్వాన సంఘం గౌరవ చైర్మన్ సిహెచ్.శ్రీమన్నారాయణ, చైర్మన్ కెవి శేషారెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మహాసభ సందర్భంగా నగరంలో ప్రచారం జరిగింది.

కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ మూత..!

ఫిబ్రవరి 1 నుంచి అమలు చేస్తారు - అందరిని కలుపుకొని పోరాటం చేస్తాం : సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్‌ను నెలాఖరకు మూత వేస్తున్నట్లు మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వేణుగోపాల స్వామి కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పోర్టు యాజమాన్యం ఈ నెలాఖరకు కంటైనర్ టెర్మినల్‌ను మూసివేస్తున్నట్లు లేఖ రాశారన్నారు. చివరిగా కంటైనర్ నౌక రానున్నదన్నారు. తమిళనాడుకు ఈ టెర్మినల్‌ను తరలిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎంఎల్‌ఎ కాకాణి గోవర్దన్‌రెడ్డి బెదిరింపులు, అక్రమ సంపాదన కారణంగానే ఇక్కడ నుంచి టెర్మినల్ తరలిపోతుందన్నారు. కృష్ణపట్నం పోర్టుకు ఇప్పటికే 2500 ఎకరాలు రైతులు భూము లిచ్చారని, మరో 6 వేల ఎకరాలు పరిశ్రమల నిర్మాణం కోసం స్వీకరించారన్నారు. కిసాన్ సెజ్ పేరుతో 2500 ఎకరాలు స్వీరించారన్నారు. సుమారు పది వేల ఎకరాలు పోర్టు ఆధారంగా వచ్చాయని పోర్టు లేకపోతే ఈ భూములు వృథా అవుతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓ పథకం ప్రకారం పోర్టును నిర్వీర్యం చేస్తుందన్నారు. టిడిపి, సిపిఎం, సిపిఐ, జనసేన, బిజెపి ఇతర రాజకీయ పార్టీలను కలుపుకొని పోరాటం సాగిస్తామన్నారు. మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పోర్టులోని టెర్మినల్ ఎక్కడకు వెళ్లదని చెబుతున్నారని, ఇందులో ఏమాత్రమూ వాస్తవం లేదన్నారు. సుమారు 10 వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోతు న్నారన్నారు. ఇక్కడకు కంటైనర్లు రావడం దాదాపు నిలిచిపోయా యన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కనీసం నోరు మెదపడం లేదన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే కృష్ణపట్నంకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మాజీ రైల్వే పిఆర్ఓ పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టుకు ఆధారంగా వెంకటాచలం నుంచి పోర్టుకు రూ.50 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ నుంచి కంటైనర్లు ఎగుమతి, దిగుమతి సాగింది, రైల్వేకు భారీగా ఆదాయం వచ్చిందన్నారు. ఇప్పుడు టెర్మినల్ మూత వేస్తే తీవ్రంగా నష్టపోవడం తోపాటు సుమారు 5 వేల మంది కార్మికులు పనులు కోల్పోతున్నారన్నారు. సమా వేశంలో మాజీ మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి. నారాయణ, అబ్దుల్ అజీజ్, మాజీ ఎంఎల్ఎలు పి. సునీల్‌కుమార్, కంభం విజయ రామిరెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, బొజ్జల సుధీర్‌రెడ్డి, టి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతోన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

బిజెపికి బానిసలు టిడిపి, వైసిపి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల విమర్శ

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి బానిసలుగా వ్యవహరిస్తున్నాయని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. పిసిపి అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రప్రధ మంగా షర్మిల జిల్లా పర్యటనకు వచ్చారు. ఆమె తొలుత కోవూరు నియోజకవర్గం, ఇన మడుగు సెంటర్ మీదుగా ఆత్మకూరు బస్టాండ్, కనకమహాల్‌సెంటలర్ , కొత్తహాల్ సెంటర్ రహదారి మార్గాన ఇందిరా భవన్‌కు చేరు కున్నారు. ా కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలికారు. ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆమె ప్రసంగించారు. రాష్ట్ర ఏర్పడే నాటికి లక్షా ఎనబై వేల కోట్ల రూపాయలు అప్పు ఉంటే, ఐదేళ్లు పాలించిన టిడిపి మరో లక్షా ఎనబై వేల కోట్లు అప్పు చేసిందన్నారు.. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ఏకంగా రూ.8 లక్షల కోట్లు చేసిందని వి మ ం ర్శిం చా ర ు . రాష్ట్రానికి రాజధాని నిర్మాణం చేపట్టలేదని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేయలేదన్నారు. బిజెపి రాష్ట్రానికి ఏమి చేసిందని ఆ పార్టీతో వైసిపి, టిడిపి దోస్తీ కడుతున్నాయని ప్రశ్నించారు. టిడిపి అమరావతి రాష్ట్రానికి రాజదాని అని, వైసిపి రాష్ట్రానికి మూడు రాజధానులని మాట్లాడి చివరకు రాజధానీ లేని రాష్ట్రంగా తయారు చేశారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా ప్రమాణస్వీకరం చేసిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. టిడిపికి గానీ, వైసిపికి గానీ ఓటు వేస్తే బిజేపికి ఓటు వేసినట్లేనన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు కెవి.పి. రామచంద్రరావు, సి.డబ్ల్యూ.సి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి , సభ్యులు కొప్పుల రాజు ,సి.డబ్ల్యూ.సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు, సిసిసి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం.ఠాగూర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న వైఎస్. షర్మిల

నేడు 'రా కదలిరా'..!

టిడిపి అధినేత చంద్రబాబురాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా కదలిరా కార్యక్రమంలో భాగంగా నేడు నగరానికి రానున్నారు. ఉదయం 10 గంటలకు జాతీయ రహదారి సమీపంలో వేణుగోపాల స్వామి కాలేజీ ప్రాంగణంలో ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇందుకోసం ఆపార్టీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో జరుగుతోన్న ఈ సభలో ఎనిమిది నియోజకవర్గాల నుంచి ఆపార్టీ నేతలు, కార్యకర్తలు హాజరు కానున్నారు. టిడిపి, జనసేన నేతలు సభకు తరలిరాడానికి ఏర్పాట్లు చేశారు. నూతనంగా టికెట్ ఆశిస్తున్న నేతలు భారీగా జనసమీకరణ చేస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో సభను త్వరగా ముగించాలని చూస్తున్నారు. కేవలం వేదిక మాత్రమే వేయగా, మిగిలిన చోట ఎలాంటి షామీనాలు వేయలేదు. ఏర్పాట్లను టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి. నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. జాతీయ రహదారి పక్కనే కావడంతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

చంద్రబాబునాయుడు సభకు వేణుగోపాల స్వామి కాలేజ్ వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న టిడిపి నేతలు

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - లింగసముద్రం : ఈవిఎంలను అడ్డు పెట్టుకొని అధికారం చేపడుతున్న జాతీయ పార్టీలకు వ్యతిరేకంగా ఈ నెల 31న ఢిల్లీలోని ఎలక్షన్ కమిషన్ కార్యల యం ఎదురు భారీ ధర్నా ప్రదర్శన ఉంటుందని భారత్‌ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకట్రావు చెప్పారు. శనివారం మండల కేంద్రమైన లింగసముద్రంలోని కోటయ్య సమాధి వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన బిజెపి, కాంగ్రెస్‌లపై విమర్శలు చేశారు. వివిధ పార్టీలకు చెందిన మాజీ ఎంపిపి పూరిమిట్ల బాలకోటయ్య,మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి,పూరిమిట్ల మాధవరావు,గనిపినేని బ్రహ్మయ్య,నీలం బ్రహ్మారెడ్డి, చిరుమామిళ్ల బ్రహ్మయ్య, గనకనపల్లి బాలనారాయణ, యర్ర జొన్న పురుషోత్తం, జె మోహనరావు, బల్లి శివరంజన్ పాల్గొన్నారు.

అగ్నిమాక శాఖాధికారికి అవార్డు

ప్రజాశక్తి-కందుకూరు : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కందుకూరు అగ్నిమాపక శాఖ కేంద్ర కార్యాల యము అధికారి బి.వెంకటేశ్వర్లు ఉత్తమ అవార్డును అందుకున్నారు. 2023వ సంవత్సరములో అగ్నిమాపక శాఖలోసేవా రంగంలోబాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు వారి సేవలను జిల్లాస్థాయిలో గుర్తించి భారత్ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించడం వల్లనే ఈ గుర్తింపు వచ్చిందన్నారు.

బి వెంకటేశ్వర్లు

చిరంజీవి ఫ్యాన్స్ హర్షం

ప్రజాశక్తి - లింగసముద్రం : కేంద్ర మాజీ మంత్రి మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషన్ ఇవ్వడం పట్ల లింగసముద్రం మండలం, చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షులు బట్టరుశెట్టి రాఘవనాయుడు హర్షం వ్యక్తం చేశారు.చిరంజీవి చేసిన సామాజిక సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మవిభూషన్ ఇవ్వడం హర్షనీ యమ న్నారు. కింది స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన చిరంజీవి ఆ అవార్డుకి అర్హుడని, ఆయనకు మరిన్ని అవార్డుల రావాలని కోరు కుంటున్నట్లు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ను బదిలీ చేస్తూ ప్రభుత్వ స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా మనోహర్ ను అమలాపురం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో బద్వేలు మున్సిపల్ కమిషనర్ కష్ణారెడ్డిని నియమించారు. 2019 జూలై నెలలో కందుకూరు కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మనోహర్ నాలుగేళ్లకు పైగా ఇక్కడ ఉన్నారు.

హిట్ అండ్ రన్ క్రిమినల్ చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఇటీవల కేంద్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులను అణిచివేసే పద్ధతిలో తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత లోని హిట్ అండ్ రన్ 106(1)(2) క్రిమినల్ చట్టాన్ని రద్దు చేయాలని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని లారీ యార్డులోని లారీ డ్రైవర్లు క్లీనర్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మోటార్ వాహన చట్ట సవరణ బిల్లును మరలా సవరించి ప్రమాదం జరిగి ప్రాణ నష్టం సంభవిస్తే దానికి ముద్దాయిగా డ్రైవర్‌ను చేసి పది లక్షలు జరిమానా పదేళ్ల జైలు శిక్ష విధించడం దుర్మార్గ మన్నారు. బ్రిటిష్ కాలంలోనే ప్రమాదాలకు సంబంధించి రెండు సంవత్సరాల కంటే అదనంగా జైలు శిక్షలు లేనటువంటి చట్టాలు ఉండేవన్నారు. మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన తర్వాత కూడా దేశాన్ని పరిపాలించే మన పాలకులు అత్యంత దుర్మార్గంగా ఇలాంటి క్రిమినల్ కోడ్ చట్టాలను తీసుకొచ్చి ట్రాన్స్పోర్ట్ రంగాన్ని నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులందరిని సమీకరించి ఇలాంటి క్రిమినల్ చట్టాలతో కూడిన టువంటి సెక్షన్లను రద్దు చేయాలని నిర్వహించతలపెట్టిన ఒక్కరోజు సమ్మె కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె. సురేష్ మాట్లాడుతూ ఇలాంటి చట్టాలు తీసుకొచ్చి రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే దాంట్లో భాగంగా ఈ రంగాన్ని పూర్తిగా పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకి ఇచ్చే దాంట్లో భాగంగానే ఇలాంటి చట్టాలు తీసుకొచ్చిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశంలోని ప్రజల యొక్క నిత్యవసరాలు తీర్చే దాంట్లో ట్రాన్స్పోర్ట్ రంగం క్రియాశీలకంగా ఉందన్నారు. ఈ క్రమంలో నిర్నేతి సమయాల్లో సరుకు రవాణా చేసే క్రమంలో అనుకోకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు వాటికి డ్రైవర్ల బాధ్యులు చేసి శిక్షించటం సరికాదన్నారు. ఇకనైనా ఈ కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత పేరుతో తీసుకొచ్చిన క్రిమినల్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె అనంతరం కూడా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దామోదర్ రెడ్డి ఆటో కార్మిక సంఘం జిల్లా నాయకులు పి మురళి కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న దృశ్యం

'మాకొండ'లో పూజలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మాలకొండ శ్రీమల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని పలువురు ప్రముఖులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఉదయం 7 గంటలకే మండలంలోని మాలకొండకు వచ్చిన కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి హోమం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు మాలకొండ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మరో టిడిపి నేత కోటపాటి జనార్ధన రావు కూడా స్వామి వారిని దర్శిం చుకున్నారు. శనివారం మాలకొండ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. మాలకొండకు విచ్చేసిన భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే బి శ్రీనివాసరావు తగిన ఏర్పాట్లు చేశారు. వలేటివారిపాలెం ఎస్ఐ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జెడ్పిటిసి ఇంటూరి భారతి మండల వైసీపీ అధ్యక్షులు పరిటాల వీరస్వామి అనుములు వెంకటేశ్వర్లు అనుములు వెంకటస్వామి నుంచి సర్పంచ్ విసతీష్ కొంక మాధవ పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం 8,27303

మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తుల ద్వారా 8,273 03ఆదాయం లభించినట్లు దేవస్థానం పర్యవేక్షణ అధికారి కేబి శ్రీని వాసరావు తెలిపారు. వివిధ రూపాల్లో ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

చంద్రబాబు సభ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరులోని యస్‌విజిఎస్ గ్రౌండ్‌లో నేడు జరగనున్న రా....కదలిరా కార్యక్రమంలో పాల్గొనేందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు వస్తున్నారు. ఆ కార్యక్రమానికి సంబంధించి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ , మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ , ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి , ఇతర నాయకులతో కలిసి ఏర్పాట్లను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు.

'ఇంటూరి'కి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుని బెంగుళూరు టిడిపి ఫోరం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలిపారు.ఈ సందర్భంగా సభ్యులు నాగేశ్వరరా వును సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం మరింతగా కష్టపడాలని సూచించారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు

రైతుల ప్రయోజనాలే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్ట పోయిన రైతులకు 3,4 రోజుల్లోనే 80 శాతం రాయితీతో విత్తనాలు పంపిణీ చేసి జిల్లా యంత్రాంగం రైతాంగానికి అండగా నిలిచినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. యూరియా కొరత అంటూ కొన్ని పత్రికల్లో అసత్య వార్తలు రాయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయన్నారు. అసత్య వార్తలతో రైతులు కంగారు పడొద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి మహేశ్వరుడు, జిల్లా సహకార శాఖాధికారి సుధాభారతి, వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త యు వినీత, నాబార్డ్ డిడిఎం రవి సింగ్, ఏపిఎంఐపి పిడి శ్రీనివాసులు, ఏపీ సీడ్స్ డిస్టిక్ మేనేజర్ పి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ ఏడీలు నర్సోజిరావు, శేషగిరి, ఇరిగేషన్, మత్స్య శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నిరంజన్‌బాబు రెడ్డి

జనసమీకరణ సభలో 'చిలకపాటి'

ప్రజాశక్తి-కందుకూరు :మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కదలిరా సభ జరగనుంది. అందుకు సంబంధించి ఉదయగిరి నియోజ కవర్గం దుత్తలూరు మండల పరి శీలకులుగా ఉన్న బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిలకపాటి మధు బాబు కలిగిరి లోని తెదేపా కార్యాలయం లో జరిగిన జన సమీకరణ సమావేశం లో మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావుతో కలసి పాల్గొన్నారు. త. నెల్లూరు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు చెంచల బాబు యాదవ్, దుత్తలూరు మండల తెదేపా అధ్యక్షులు వెంకట రత్నం, మండల నాయకులు, నెల్లూరు పార్లమెంట్ యాదవ సాధికార సమితి కన్వీనర్ రవీంద్ర బాబు, మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున, క్లస్టర్ ఇంఛార్జి వెంకట రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న చిలకపాటి

రూ. 73.35 కోట్లతో అభివృద్ధి పనులు

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు

పొదలకూరు పంచాయతీలో అభివద్ధి పనులకు అగ్ర తాంబూలం వేశామని, ఈ ఐదేళ్ల కాలంలో సుమారు రూ. 74 కోట్లతో ప్రజలకు అవసరమైన అభివద్ధి పనులు పూర్తి చేశామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం పొదలకూరులో 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ. 23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని వెరసి 67.54 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొదలకూరు వంటి పెద్ద పంచాయతీలో నేడు ప్రారంభించిన భవనాలతో కలుపుకొని పొదలకూరు పెద్ద పంచాయతీ పరిధిలో 4 సచివాలయం భవనాలు, 4 రైతు భరోసా కేంద్రాలు, 4 హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మాణం పూర్తయ్యాయన్నారు. పొదలకూరు మండలంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి పూర్తి చేశామన్నారు. సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు, పాఠశాల భవనాలు, ప్రధాన రహదారులు, లేఅవుట్లు త్రాగునీరు, విద్యుదీకరణ వంటి కార్యక్రమాలను చేపట్టి, ఈ ఐదేళ్ల కాలంలో పొదలకూరు మండలంలో 73 కోట్ల 35 లక్షల 79 వేల రూపాయలను అభివద్ధి పనులకు ఖర్చు చేశామన్నారు. అనంతరం పొదల కూరు ఎంపిడిఒ కార్యాలయంలో వైఎస్ఆర్ అసరా 4వ విడత నగదు పంపిణీ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడారు. దేశ,రాష్ట్ర చరిత్రలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు మహిళ లకు చెందే విధంగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు ముఖ్యమంత్రి ఈ నెల 23 వ తేదీన ఉరవకొండ బహిరంగ సభ నుంచి బటన్ నొక్కి ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో 7, 98,395 స్వయం సహాయక సంఘాలకు 4 విడతల్లో షుమారు 25,570 కోట్ల రూపాయలు జమ చేసామని వెల్లడించారు.జిల్లాలో 4 విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 1074.39 కోట్ల నగదును బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నరు.సర్వేపల్లి నియోజక వర్గం లో 4,063 యస్.హెచ్.జి గ్రూపులకు షుమారు 122.37 కోట్లు జమ చేసామని మంత్రి కాకాణి వివరించారు.4వ విడత వైఎస్సార్ ఆసరా క్రింద పొదలకూరు మండలంలో 1076 స్వయం సహాయక గ్రుపుల్లోని 10,620 మంది మహిళల ఖాతాల్లో 33.10 కోట్లు జమ చేసామని అన్నారు. ప్రతి కుటుంబం వద్దకు వాలంటీర్లు వచ్చి వారికి ఏ పథకాలు వర్తిస్తాయో తెలియచెప్పి, వాటిని వారి ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా పెన్షన్లను ఇచ్చిన మాట ప్రకారం 3,000 రూపాయలకు పెంచి అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, మత్స్యకార భరోసా, వైయస్సార్ చేయూత వంటి మరెన్నో పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో సఫలీకతం అయినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పొదలకూరులో మహిళలు నాలుగో విడత ఆసరా పంపిణీ కార్యక్రమంలో భారీ బహిరంగ సభను తలపించే విధంగా పాల్గొన్నం దుకు మంత్రి కతజ్ఞతలు తెలిపారు. డిఆర్డిఏ పిడి సాంబశివరెడ్డి, తాసిల్దార్ వీర వసంత కుమార్, ఎంపీడీవో నగేష్ కుమారి, జడ్పిటిసి నిర్మలమ్మ, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సోమా అరుణ, లక్ష్మీ కళ్యాణి, సర్పంచ్ మల్లికా చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా మండల స్థాయి అధికార్లు,ప్రజా ప్రతినిధులు, పొదుపు మహిళలు ఉన్నారు.



చెక్కు ఆవిష్కరిస్తున్న నాయకులు

రవాణారంగం బంద్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న వినాశకర ఈ చట్టానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా రవాణారంగ కార్మికులు బంద్ నిర్వహిస్తున్నారని ఈ బంద్‌లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆటో యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని మైపాడు, నరసాపురం, గంగపట్నం, ఆటోయూనియన్ కమిటీల ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజహీర్ అహ్మద్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గంగపట్నం గ్రామంలోని శ్రీ చాముండేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీహిద్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న హిట్ అండ్ రన్ ప్రకారం రవాణా రంగ కార్మికులకు కుదిబండగా మారుతుందని, ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలకు

ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీహిద్ అహ్మద్

సైతం ఆటోడ్రైవర్లు రవాణా రంగ కార్మికులు జీవిత శిక్ష అనుభవించే పరిస్థితి వస్తుందని, దానివల్ల వేలాది కుటుంబాలు రోడ్డ పాలవుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మోటార్ వెహికల్ యాక్ట్‌ను వెంటనే రద్దుచేసి రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న వినాశకర ఈ చట్టానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా రవాణారంగ కార్మికులు బంద్ నిర్వహిస్తున్నారని ఈ బంద్‌లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, జిల్లా కమిటీ సభ్యులు పి.మురళి మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ప్రీమియం, ఆర్‌డిఒ చలానాలు అధికంగా వసూలు చేస్తున్నారని జగన్మోహన్ రెడ్డి రూ.10వేలు ఇస్తూ సంవత్సరానికి రూ.30వేలు ఆటో కార్మికుల దగ్గర వసూలు చేస్తున్నారని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని, జిఒ నెంబర్ 21 రద్దు చేయాలని ఆటో కార్మికుల విధిగా యూనిఫామ్ ధరించి ఆటో పేపర్లు ఫోర్సులో ఉంచుకోవాలని, ప్యాసింజర్లకు మర్యాదగా మెలగాలని ఆటో కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమం ఇందుకూరుపేట మండలం ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైపాడు గంగపట్నం ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఐరె ప్రసాద్, ఆశోక్, మస్తానయ్య, ప్రతాప్, ఇందుకూరుపేట ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దయాసాగర్, వాసు, తోటపల్లి గూడూరు మండల ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన వరప్రసాదు, శ్రీను, ఉపాధ్యక్షులు వెంకటేష్, సహాయ కార్యదర్శి గోపి, కమిటీ సభ్యులు దయాకర్, భాస్కర్, మనోహర్, ఇందుకూరుపేట సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, రైతుసంఘం నాయకులు వెన్ను వేణు, తదితరులున్నారు.

పంటల సాగు పరిశీలన

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో శనివారం తుమ్మలపెంట చెరువు కింద ఆయకట్టులో ఉన్న పంటల సాగును ఇరిగేషన్, సోమశిల ఇంజనీరింగ్, వ్యవసాయ శాఖ, అధికారులు పరిశీలించారు. చెరువు కింద సాగు చేస్తున్న 1900 ఎకరాల వరిసాగుకు రెండు తడుల నీటి సరఫరాకు అవసరం ఉన్నందున రైతులు ఇటీవల ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి దృష్టికి తెచ్చుతంతో సోమశిల ప్రాజెక్టు నుంచి విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు. దాంతో స్పందించిన ఎంఎల్‌ఎ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ ఇఇ కృష్ణమోహన్, డిఇ పి.ఎం ఖాన్‌లు తుమ్మలపెంట చెరువులో ప్రస్తుతం ఉన్న నీరు, ఆయకట్టులో చేసిన పంటల సాగును పరిశీలించారు. అక్కడ వచ్చిన రైతులు సాగునీరు ఇచ్చి ఆదుకోవాలని ఇఇని కోరారు. సోమశిల కాలువ ద్వారా సాగు నీటిచ్చేలా అధికారులు అంచనా వేశారని తెలిపారు. కావలి కాలువ ద్వారా ఎస్‌విపిఎం నుంచి 35 కిలోమీటర్ల దూరం నుంచి నీటిని తీసుకురావాల్సి వస్తున్నట్లు గుర్తించారు. మధ్యలో వాగుకు అటూ ఇటూ సాగు చేశారని, అక్కడ నుంచి సాగునీరు తీసుకురావడం కష్టమేనన్నారు. అయినా సాగు నీటిని అందించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరిగేషన్ ఎఇలు హరీష్ కుమార్, కిరణ్ కుమార్, సోమశిల డిఇ మహేష్, మండల వ్యవసాయాధికారిణి లలిత, సర్పంచి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న నాయకులు

కల్తీ విత్తనాలతో మోసపోతున్న రైతులు

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలో కల్తీ విత్తనాలను వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని టిడిపి నాయకులు తెలుగు రైతుసంఘం నేత ఎం.శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. నకిలీ విత్తనాలను వేసిన అలగానిపాడు రైతులను శనివారం ఆయన పరామర్శించారు. రైతుల పొలాలను సందర్శించి వారికి జరిగిన అన్యాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల మండలంలో సుమారు 1500 ఎకరాలు రైతులు నష్టపోయినా ప్రభుత్వం వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని దానిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని లేనిపక్షంలో ఆందోళన దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి మండల లోక్‌అదాలత్ ఆధ్వర్యంలో శనివారం సబ్‌జైల్లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా న్యాయ విజ్ఞాన సదస్సులో నూతనంగా వచ్చిన అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ జి.విక్రమ్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై అక్కడున్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగేసమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, జైలు సూపరింటెండెంట్ చినసుబ్బయ్య పాల్గొన్నారు.

కెనరా విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ మంజూరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కెనరా బ్యాంకు కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా కెనరా బ్యాంకు ఆత్మకూరు బైపాస్ రోడ్డు బ్రాంచి వారు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు రూ.22,500 స్కాలర్‌షిప్‌ను అందజేశారు. బాలికల అక్షరాస్యతను పెంపొందించాలన్న ఉద్దేశంతో ప్రత్యేక రూ.22,500 స్కాలర్‌షిప్‌ను పేద బాలిక విద్యార్థినులకు అందిస్తున్నామని, అందులో భాగంగా ఈ సంవత్సరం ఆత్మకూరు పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాల చదువుతున్న 6మంది విద్యార్థినిలకు రూ.22,500 మంజూరు చేశామన్నారు. పి.స్పందన - 10వ తరగతి రూ.5వేలు, ఎన్.నాగలక్ష్మి 9వ తరగతి రూ.5వేలు, చేజర్ల లాస్య - 8వ తరగతి - రూ.5వేలు, మందా హారిక - 7వ తరగతి రూ.2500, బి చందన ప్రవళిక - 6వ తరగతి రూ.2500, పి బూజాక్షి 5వ తరగతి రూ.2500 స్కాలర్‌షిప్‌లు మంజూరయ్యాయని బ్రాంచ్ మేనేజర్ వన్నె హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ, సోషల్ టీచర్ దమ్ము పద్మమ్మ తెలియజేశారు.

టిడిపి నేతకు బొల్లినేని పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి : కిషోర్ ట్రేడర్స్ అధినేత టిడిపి నేత వాయిగాండ్ల ఖాజారావు మరణ విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘననివాలు అర్పించి తమ ప్రగడత సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, మండల కన్వీనర్ బయ్యన్న, వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, రియాజ్, గూడూరు వెంకటేశ్వర రావు, జాఫర్ మొహిద్దీన్, బొజ్జా నరసింహులు, ఓబుల్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఉన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో వెనుకబడిన నిరుపేదలైన గిరిజన కాలనీలకు సామాజిక భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ మాజీ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. గిరిజనులు అభివృద్ధికి దూరంగా తరతరాలు నుండి నిరుపేదలుగా జీవిస్తూ పేదరికం అనుభవిస్తున్న గిరిజన కాలనీలను జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సందర్శించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రతీ గిరిజన కాలనీకి ఎంపి నిధుల నుండి సామాజిక భవనాలు నిర్మించాలన్నారు.

తక్కువ ధరకే ఎపి ఫైబర్ సేవలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతీ ఇంటికి అతి తక్కువ ధరకే నాణ్యమైన ఇంటర్‌నెట్ సేవలు అందించేందుకు ప్రతి పంచాయతీలో బిబిఎన్‌ఎల్ సిగ్నల్స్ ఇవ్వడం జరిగిందని మార్కెటింగ్ మేనేజర్ సుబ్రమణ్యం తెలియబరిచారు. శనివారం ఇందుకూరుపేటలో జరిగిన సమావేశంలో ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ అతి తక్కువ ధరకే రూ.190, రూ.249లకే ఇంటర్నెట్ అందిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే తొందరలో ప్రతి పంచాయతీల్లో ట్రిపుల్ సర్వీసులు కూడా అందిస్తారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్క ఆపరేటర్ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కేబుల్ ఆపరేటర్ అధ్యక్షుడు ప్రసాద్, అధికారులు సింహాద్రి, రమేష్ రెడ్డి, తోటపల్లి గూడూరు, ఇందుకూరుపేట ఆపరేటర్లు పాల్గొన్నారు.

అడ్మిషన్లకు 30న ఆఖరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎపి ఓపెన్ స్కూల్ సొసైటీ (ఎపిఓఎస్‌ఎస్) ద్వారా ఎస్‌ఎస్‌సి, ఇంటర్మీడియట్ ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి, హెచ్‌ఇసి గ్రూపుల ప్రవేశం కోసం అడ్మిషన్లు 30వ తేదీ ఆఖరు అనికళాశాల కరస్పాండెంట్ రాజు తెలియజేశారు. పై గ్రూపులలో చేరదలచిన వారు ఆత్మకూరు పట్టణంలోని శిరిడి సాయిరాం జూనియర్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జి.కొండారెడ్డిపల్లి గ్రామ శివారులలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. ఐదుగురు జూదరులతోపాటు రూ.19200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు శనివారం ఎస్‌ఐ కె.తిరుపతయ్య తెలిపారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

రూ.40వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున నలుగురికి రూ.40వేలు నగదును ఆర్థికసాయం అందజేశారు. ఒకటో వార్డు పరిధిలోని నర్సాపురం అరుంధతీయవాడకు చెందిన అంకి కొండమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన ట్రస్టు సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. రెండో వార్డు పరిధిలోని వెంకట్రావు పల్లిలో కళ్లగుంట సుబ్బమ్మ అనే వృద్ధురాలు ఇటీవలే మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం ట్రస్ట్ సభ్యులు అందజేశారు. 21వ వార్డు పరిధిలోని ఎల్‌ఆర్ పల్లిలో ఇటీవల మృతి చెందిన షేక్ కాలేషా కుటుంబ సభ్యులను ట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. రూ.10వేలు ఆర్థికసాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఎల్‌ఆర్‌పల్లిలోని నాగయ్య నగర్‌లో ఇటీవల మృతి చెందిన మస్తాన్ సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్ట్ సభ్యులు ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేసిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డికి తమ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శివ కోటారెడ్డి, మెప్మా ఆర్‌పిలు సుష్మ, సుజాత, శ్యామల, వలంటీర్ కవిత, ట్రస్ట్ సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు డివిజన్ విద్యుత్ శాఖ ప్రమాదరహిత ఉత్తమ డివిజన్‌గా అవార్డు లభించింది. ఈ మేరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.జనార్ధన్‌కు తిరుపతిలో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో అవార్డు అందజేశారు. వివరాల మేరకు ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో పలు విద్యుత్ డివిజన్‌లలో ప్రమాదాలపై అందిన నివేదికల మేరకు ఆత్మకూరు డివిజన్ ప్రమాద రహిత డివిజన్‌గా ఎంపికైంది. సిబ్బంది కృషితో ఇది సాధ్యమైనట్లు డిఇఇ బి.జనార్ధన్ తెలిపారు. నిల్ యాక్సిడెంట్ బెస్ట్ డివిజన్‌గా ఆత్మకూరు డివిజన్ ఎంపిక రావడంతో తిరుపతిలోని విద్యుత్ శాఖ రీజినల్ కార్యాలయంలో చైర్మన్ ఎమ్‌డి సంతోష్ రావు చేతుల మీదుగా డిఇఇ కి అవార్డు అందజేశారు. ఆయనను పలువురు అభినందించారు.

డాక్టర్ చంద్రశేఖర్‌కు ఉత్తమ సేవాపురస్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట

75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుష్ శాఖలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కోర్ర చంద్రశేఖర్‌కు శుక్రవారం జిల్లా కలెక్టర్ హరి నారాయణ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు పలువురు ఆయనను అభినందిస్తున్నారు.

ఎండియు ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఎండియు ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీష్‌బాబుకు ఎండియు ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వేలి ముద్రల వల్ల హెల్పర్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. పనిభారం పెరిగి హెల్పర్లు రావడం లేదని తెలిపారు. వేలిముద్రల విధానాన్ని తొలగించి ఇదివరకులాగే ఒకే వేలిముద్రతో నిత్యావసర సరుకులు వచ్చే విధంగా చేయాలని, లేనిపక్షంలో ఒక వేలిముద్ర తీసుకొని బియ్యం మాత్రమే పంపిణీ చేస్తామని తెలిపారు. అంగన్‌వాడీ, మిడ్ డే మీల్స్‌కు సంబంధించి గడిచిన సంవత్సర కాలం కమిషన్లు ఇంతవరకు చెల్లించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కేజీకి రూ.1.50 పైసలను చెల్లించకుండా సాకులు చెబుతూ పది పైసలు చెల్లించి డీలర్లకు ఏమో కేజీకి రూ.1 చెల్లిస్తుందన్నారు. తమకు కనీసం హమాలీలకు, పెట్రోల్ ఖర్చులకు కూడా రావడం లేదదన్నారు. ఈ పని భారం మోయలేమని, పూర్తిగా అంగన్‌వాడీలను, మిడ్ డే మీల్స్‌కు

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ఎండియు ఆపరేటర్లు

సంబంధించి సరుకులను ఫిబ్రవరి నుంచి బహిష్కరిస్తున్నామన్నారు. ఇప్పటివరకు మరణించిన 67మంది ఎండియు ఆపరేటర్లకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియోను ప్రభుత్వం చెల్లించి వారి కుటుంబాలను రోడ్డు మీద పడకుండా కాపాడాలని కోరారు. కార్యక్రమంలో డి.పెంచల ప్రసాద్, ఎస్ శ్రీకాంత్, ఎస్‌డి జమీర్, సిహెచ్.శ్రీనివాసులు, సునీల్, పవన్‌కుమార్, బి.రాజు, వై.కళ్యాణ్, వి.సుబ్బారెడ్డి తదితరులున్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి మండల అధికారులు విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అందుబాటులో ఉండాలని ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిడిఒ ఈశ్వరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు రాష్ట్ర అభివృద్ధి కూడా అదే స్థాయిలో జరుగుతుందన్నారు. బండగానపల్లి ఘాట్ రోడ్ నిర్మాణం హైస్కూల్లో ఉపాధ్యాయుల కొరత ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపిటిసి కాకు విజయ త్వరగా తక్షణమే సంబంధిత అధికారులు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పూర్తి చేస్తామని హామీనిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధికి ప్రతి అధికారి సహరించాలన్నారు. ప్రస్తుతం రోడ్లు, డ్రెయినేజీలపై ప్రత్యేక దృష్టి సారించిందని, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. రానున్న వేసవి దృష్ట్యా తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎఇకి సూచించారు. సమావేశంలో పలువురు సర్పంచులు ఎంపిటిసిలు తమ గ్రామ

మాట్లాడుతున్న ఎంపిపి మూలే పద్మజావినయ్‌రెడ్డి

సమస్యలను ఎంపిపి దృష్టికి తీసుకెళ్లారు. మండల అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ఫాజిహా, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఎపిఒ శ్రీనివాసులు, ఎపిఎం ఖాజా రహమతుల్లా, ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపతయ్య, సుభహాన్, కోఆప్షన్ సభ్యులు సుభాని, సర్పంచులు గౌస్ మొహిద్దీన్, తిరుపతి మాజీ సర్పంచులు సుబ్బారెడ్డి, అక్కుల్ రెడ్డి, ఎఒ సిహెచ్ రేణుక, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-బిట్రగుంట

కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నెల్లూరుకు విచ్చేస్తున్న సందర్భంలో కావలి నియోజకవర్గంలోని జాతీయ రహదారి బోగోలు కప్పరాళ్ల తిప్ప దగ్గర రాష్ట్ర కార్యదర్శి ఎల్ సురేష్ బాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఎస్‌కె జహీర్ ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని, ఆమె రావడం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని, పార్టీకి ముందుండి నడిపిస్తే కార్యకర్తలు అందరూ ఆమెవెంట నడుస్తామని తెలిపారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు చింతాల వెంకట్రావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె బాబ్జి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కావలి టౌన్ ప్రెసిడెంట్ అనుములశెట్టి వాసు, అభిమానులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని కృష్ణంపల్లిలో ఎంపిపి నిధుల రూ.7లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్‌రెడ్డి, ఎంపిడిఒ ఈశ్వరమ్మ శంకుస్థాపన చేశారు. శనివారం మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో ఎన్నో రోజుల నుండి అసౌకర్యంగా ఉన్న మార్గానికి ఎంపిపి నిధులతో రోడ్డు మార్గం నిర్మించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గ్రామాల అభివృద్ధికి ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి డ్రెయినేజీ సిసిరోడ్ల నిర్మాణం అనేక కార్యక్రమాలు చేప అంటే ఎందుకు ముందున్నారన్నారు. ఇప్పటికే గ్రామాల్లో తమ సొంత నిధులతో రోడ్డుకి ఇరువైపుల శ్మశాన వాటికలో ఉన్న ముళ్ళ చెట్లను తొలగింపు చర్యలు చేపట్టి గ్రామాల మార్గాలను పండుగ మాసంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి, ఎంపిడిఒ

ఇఒపిఆర్‌డి మల్లి కార్జున, సర్పంచ్ లక్కీ ప్రమీల, పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాస రాజు, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, వైసిపి జిల్లా నాయకులు వెంగళరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, కొండ్రెడ్డి వీరారెడ్డి, రామిరెడ్డి, బేరి వెంకటేశం, అక్కి రమణారెడ్డి, వైసిపి ఎస్‌సిసెల్ నాయకులు గడ్డం హజరత్తయ్య, కార్యదర్శులు శిల్ప, కరిముల్లా పాల్గొన్నారు.

బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఆధ్వర్యంలో ఎపిఎస్‌పిడిసిఎల్ సంస్థ విద్యుత్ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు ఆత్మకూరు విద్యుత్ శాఖ డిఇఇ జనార్ధన్ శనివారం తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు రిటైల్ ధరలు, ఆ మేరకు విద్యుత్ ఛార్జీలు తదితర అంశాలపై విశాఖపట్నం నుంచి 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ డిఇఇ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ అభిప్రాయాలు తెలపాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చనిపోయిన గొర్రెలు

విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని హెచ్‌పి గ్యాస్ గోడౌన్ సమీపంలోని పంట పొలాల్లో 11 కె వి విద్యుత్ లైన్ తీగలు తెగిపడడంతో రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఆ ప్రాంతంలో జన సంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మృతి చెందిన రెండు గొర్రెలు మర్రిపాడుకు చెందిన గంగినేని తిరుపతికి చెందినవిగా గుర్తించారు. తెగిపడ్డ విద్యుత్ తీగలకు మరమ్మతులు చేపట్టారు.

హామీలు అమలు చేసిన వారినే గెలిపించాలి

ప్రజాశక్తి- అనంతసాగరం

జగనన్న నవరత్నాల పేరుతో 2019లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే అమలు చేశారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడి వెంటే నడవాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వైఎస్‌ఆర్ ఆసరా 4వ విడత సంబరాలలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత వైఎస్‌ఆర్ సభా ప్రాంగణం వద్ద మహిళలు ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను పరిశీలించి వారితో మాట్లాడారు. ముఖ్యమంత్రి అందచేస్తున్న ఆర్థిక ప్రోత్సాహంతో తాము దుకాణాలు ఏర్పాటు చేసుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకుంటున్నామని ఎంఎల్‌ఎకు మహిళలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయడు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, 2019లో ప్రజలు ఆయనను ఘోరంగా ఓడించారన్నారు. 2024లో ఆయన ప్రచారాలు నిర్వహిస్తూ రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల కంటే

చెక్కును అందజేస్తున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

అధికంగా ఇస్తానని చెబుతున్నారని, ఇది ప్రజలు ఎంత మాత్రం నమ్మడం లేదన్నారు. కుప్పం పర్యటనలో అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి చేస్తానని చెబుతున్న బాబు, ముందుగా అక్కడ సొంత ఇల్లు నిర్మించుకుంటే బాగుంటుందని, జగనన్న అమలు చేస్తున్న సంక్షేమాన్ని లోకేష్ పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ఆయన గత మేలో ఒక మేనిఫెస్టో ప్రకటించారని, అందులో సంక్షేమ పథకాలన్నీ ఇప్పటికే అమలవుతున్న విషయం ప్రజలంతా గమనించారని, ఇలా కాపీ మేనిఫెస్టో కాకుండా ప్రజలకు మీరు ఏం చేస్తారో అది చెబితే బాగుంటుందన్నారు. 2014లో మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పిన మీరు 2019 వరకు చేయకుండా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగు విడతల్లో చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.25వేల కోట్లు అందజేశారని, మాట నిలబెట్టుకోవడం అంటే ఇదేనని, జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో నూటికి 99 శాతం అమలు చేశారని తెలియజేశారు. ఇలాంటి ప్రజాసంక్షేమ ముఖ్యమంత్రిని అక్కాచెల్లెమ్మలు మళ్లీ ఆశీర్వదించి 175కు 175 స్థానాల్లో విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మండలంలో 571 మంది సభ్యులకు రూ.3.58 కోట్లు వైఎస్‌ఆర్ ఆసరా నమూనా చెక్కును వారికి అందజేశారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై నందవరం క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఉదయం రెండు లారీలు ఢీకొన్నాయి. వివరాల మేరకు.. కృష్ణపట్నం పోర్టు నుండి బొగ్గులోడుతో బళ్లారి వెళుతున్న లారీని కడప నుండి నెల్లూరు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒక లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడంతో ప్రమాదం జరిగింది.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు నివారించవచ్చని, వాహనచోదకులు తప్పకుండా రోడ్డు భద్రతా నియామాలను పాటించాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మోటార్ బైక్, ఆటో ర్యాలీలను ఎంఎల్‌ఎ మేకపాటి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించే వాహనాలను నడిపాలని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలను నడపవద్దని సూచించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకోకుండా ఉండాలని, అప్పుడు ప్రమాదాలు జరగవన్నారు. కార్లు, ఇతర వాహనాలు నడిపే వారు డ్రైవింగ్ సమయంలో సీటు బెల్ట్ ధరించాలని, ఇవి రక్షణగా నిలుస్తాయని, డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

డాక్యుమెంట్ పోయినది

మోదుగ.వెంకట రమణయ్య అను నాకు కావలి గాయత్రీ నగర్ లో ఉన్న ఇంటి స్థలం కు చెందిన **ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 503/1999.** ను జెరాక్స్ తీయించేందుకు **తే21-12-2023ది.**న కావలిలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్ వద్ద జెరాక్స్ షాప్ కు పోవు చుండగా పోయినది. దొరికినవారు కింది అడ్రెస్ కు చేర్చగలరు.

ఇట్లు,
మోదుగ. వెంకటరమణయ్య
డోర్ నెం.6-8-35ఏ. గాయత్రీ నగర్,
కావలి. Cell :9573946003.

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న పొంగూరు నారాయణతో అగ్ర నేతలు

చంద్రబాబు సభకు ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రా.. కదలి రా.. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం నెల్లూరుకు రానున్నారు. ఈ క్రమంలో నెల్లూరు నగరంలోని ఎస్‌వీజిఎస్ మైదానంలో చంద్రబాబు సభ కోసం టీడీపీ నేతలు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ సభ వేదిక ఏర్పాట్లను మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆయన ఎస్‌వీజిఎస్ మైదానంలో చేపడుతున్న ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కనివినీ ఎరుగని రీతిలో రా కదలిరా సభ విజయవంతం చేసేలా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన టీడీపీ శ్రేణులకు సూచించారు. అనంతరం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నెల్లూరులో తలపెట్టిన రా కదలిరా కార్యక్రమానికి సుమారు లక్ష మంది పైగా టీడీపీ శ్రేణులు, అభిమానులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ మేరకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పారు. ఎవరికి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. రానున్న ఎన్నికలకు చంద్రబాబునాయుడు టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని చెప్పారు. రా కదలిరా సభ విజయవంతం చేసేందుకు అందరు సమిష్టిగా కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, టీడీపీ పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, కోవూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, టీడీపీ ముఖ్యనేతలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు స్వాగతం

ప్రజాశక్తి-కోవూరు

ఏపీ పిసిసి అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన అనంతరం నెల్లూరు జిల్లాకు శనివారం విచ్చేసిన వైఎస్ షర్మిల రెడ్డికు జిల్లా కాంగ్రెస్ నేతలు కోవూరు ముఖ ద్వారం వద్ద ఘన స్వాగతం పలికారు. జిల్లా డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, చేవూరు శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున షర్మిలకు గజ మాల వేసి స్వాగతం పలికారు. జిల్లా నుంచి నలు మూలల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఆమె రోడ్డు షోలో కొద్ది సేపు మాత్రమే ఉంది వెంటనే ఆమె కాన్వాయి కూడా నెల్లూరు నగరానికి వెళ్లడం జరిగింది. హడావుడిగా నేతలు సంబరాలతో ఉన్నారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

షర్మిల ఫ్లెక్సీలు తొలగించడం సరికాదు

ప్రజాశక్తి-కోవూరు

షర్మిలతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రాలను రోడ్డుకు ఇరువైపుల అనుమతి తో అమర్చి ఉన్న వాటిని అధికారపార్టీ అధికారులచే తొలగించడం పిరికి పందచర్య అని దేవ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ షర్మిల రాకతో వైసీపీ కి దడ మొదలైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏపీలో పూర్వ వైభవం వచ్చి ఈసారి ఎన్నికల్లో విజయం సాధిస్తామని పిసిసి ప్రధాన కార్యదర్శి చేవూరు శ్రీధర్ రెడ్డి అన్నారు శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో షర్మిలకు అపూర్వ స్వాగతం లభించిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఏటూరు శ్రీనివాసులు రెడ్డి, గంధం యుగంధర్, జిల్లా నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రం అందిస్తున్న కమిషనర్ వికాస్ మర్మత్

ప్రాణ దాతలుగా నిలవాలి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

సమాజ మార్పు కోసం యువత ముందుకు రావాలని ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రక్తదాతల సేవలు సదా అభినందనీయమని, వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, పేర్కొన్నారు. స్థానిక రాజేంద్ర నగర్ మహాలక్ష్మి దేవాలయం సమీపంలో "స్పందించే హృదయాలు" సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకష్ణ తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. సమయానికి రక్తం అందక కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రక్త దానం చేసే అలవాటునుప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన రక్త దాతలను అభినందించి వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. సేవా సంకల్పంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకుల కషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వాహకులు, స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై గిరిజనుల్లో అవగాహన అవసరం

ప్రజాశక్తి-కొడవలూరు

ప్రభుత్వ పథకాలపై గిరిజనులలో అవగాహన అవసరమని ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం సూచించారు ఎఆర్‌డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొడవలూరు మూలకట్ట గిరిజన కాలనీలో ప్రభుత్వ పథకాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనుల్లో అవగాహన లేమి కారణంగా వంద శాతం పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నా రన్నారు గిరిజనుల చిన్నారులను బడికి పంపడం వల్ల జగనన్న గోరుముద్దలు పోషక విలువలున్న ఆహారం అందించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా యూనిఫారాలు పుస్తకాలు, నోట్సులు అందించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా అమ్మ ఒడి పథకం ద్వారా ఏడాదికి రూ.15వేలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. గిరిజనులు 50 ఏళ్ల వయస్సు నిండితేనే సామాజిక పింఛన్ను మహిళలకు 45 ఏళ్లు నిండితే చేయూత పొదుపు సభ్యులైతే ఆసరా తదితర పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా సామాజికంగా వృద్ధి చెందాలని కోరారు.

అంగన్‌వాడీల సంబరాలు

వీక్షణం..

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలకు ప్రతిపక్ష హోదాలో వైసిపి నాయకులు చేసిన హామీలు అమలు చేయాలని 42 రోజుల పాటు పోరాటం చేయడంతో ప్రభుత్వం దిగివచ్చి 11సమస్యల్లో 10 సమస్యల పరిష్కారానికి సుముఖత వ్యక్తం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై అంగన్‌వాడీలు విజయం సాధించారు. ఈ పోరాటం చేస్తున్న సమయంలో అంగన్‌వాడీల పోరాటాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసుల సహాయంతో విశ్వప్రయత్నాలు చేసింది. ఈ ప్రయత్నాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు పగలగొట్టడం, నోటీసులు అందజేయడం, ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం వంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడింది. ఆదేశాలయంలో అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటాన్ని విఫలం చేసేందుకు పోలీసు సహాయంతో నాయకులను అక్రమంగా అరెస్టు చేసేందుకు ప్రయత్నించింది. ఈ ప్రయత్నాన్ని, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు విఫలం చేశారు. అరెస్టు చేసి నాయకులను పోలీసు వాహనాల్లో ఎక్కించి స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించగా అంగన్‌వాడీలు పోలీసు వాహనాలను అడ్డంగా రహదారులపై పడుకొని నిరసన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయదారులగాన్ని, రైతులకు నష్టం చేకూర్చే విధంగా రూపొందించిన నల్ల చట్టాలను రద్దు ... చేయాలని ఏడాది పాటు ఆందోళన చేపట్టింది. కేంద్రం దిగివచ్చి నల్ల చట్టాలను రద్దు చేసి రైతులు పండించిన పంటకు మద్దతు ధర లభించే విధంగా చట్టాన్ని అమలు చేసి, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. రైతులకు కేంద్రం చేసిన హామీ నేటి వరకు అమలు చేయకపోవడంతో గణతంత్ర దినోత్సవం రోజు నగరంలో రైతు సంఘాలు, కార్మిక సంఘాలు సంయుక్తంగా ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, స్కూటర్‌లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆర్థిక బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలంటూ ఉపాధ్యాయ సంఘాలు యుటిఎఫ్,ఎస్‌టియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాయి. రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగులుగా పనిచేసి రిటైర్మెంట్ అయిన విశ్రాంత ఉద్యోగులు సైతం ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధం అవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, విధుల నిర్వహించేందుకు అధికారులకు శిక్షణ సమీకరణకు ప్రణాళిక బద్ధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది. టిడిపి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 'రా.. కదలిరా' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టి.డి.పి శ్రేణులు అహర్నిశలు కృషి చేస్తున్నాయి. టిడిపి, జనసేన పార్టీల పొత్తులో భాగంగా తమలో ఎవరికి అవకాశం కల్పించిన వైసిపిని ఓడించేందుకు కృషిచేస్తామంటూ ఆశావహ పూర్వాలు, ప్రతి పూలాలు బిజిబిజిగా గడిపేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తనయురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించి, ప్రప్రథమంగా జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలోని ఇందిరాభవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కళకళలాడింది. వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు తెలుగురాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ 'రచ్చబండ' కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాఫ్టర్‌లో ప్రయాణిస్తుండగా వాతావరణం అనుకూలించకపోవడంతో సంభవించిన ప్రమాదంలో మరణించారు. ఆ నాటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో వైభవాన్ని క్రమక్రమంగా కోల్పోయింది. అప్పటి నుంచి నగరంలోని ఇందిరాభవన్‌కు నాయకులు, కార్యకర్తలు రాకపోవడంతో కళతప్పింది. ఈ నేపథ్యంలో ఇటీవల పిసిసి అధ్యక్షురాలిగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం వైఎస్ షర్మిలను నియమించింది. పార్టీ పగ్గాలు చేపట్టిన ఆమె నగర పర్యటనకు రావడంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో నూతన ఉత్తేజం నెలకొంది. ఇందిరా భవన్‌లో ఆమె వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలను విమర్శించిన తీరు కార్యకర్తలను ఆకట్టుకుంది. నిన్నా మొన్నటి వరకు నగర నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ముచ్చటగా మూడవ సారి పోటీ చేసి విజయం సాధిస్తానంటూ సుడిగాలి పర్యటన చేస్తున్న డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్‌ను నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలని పార్టీ అధిష్టానం సూచించినట్లు వార్తా కథనాలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీని ప్రకటించే సమయానికి సమీకరణాలు ఏ విధంగా రూపాంతరం చెందుతాయో వేచి చూడాల్సి ఉంది.



పుష్ప గుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్:

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీకి భారీ షాక్ తగిలింది. రూరల్ నియోజకవర్గంలోని 30వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌కు చెందిన జనసేన పార్టీ నాయకులు, ప్రముఖ సినీ, టీవీ నటులు సయ్యద్ రియాజ్(రింగ్ రియాజ్)ఆ పార్టీకి గుడ్ బై చెప్పి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ మేరకు శనివారం ఆయన 300 మంది మిత్ర బృందంతో వైఎస్‌ఆర్సీపీలో చేరారు. వైఎస్‌ఆర్సిపిలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రింగ్ రియాజ్‌కు వైఎస్‌ఆర్సిపి జెండా కప్పి ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై, తనకు మద్దత్తు పలుకుతూ పేదల పక్షపాత పార్టీ అయినా వైఎస్‌ఆర్సిపిని బలోపేతం చేసేందుకు, భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు అండగా ఉండాలన్న సంకల్పంతో పార్టీలో చేరిన రియాజ్ ను మనస్పూర్తిగా పార్టీలకు ఆహ్వానిస్తూ స్వాగతం పలుకుతున్నామని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రింగ్ రియాజ్ సేవలను వినియోగించుకుంటామని, అదేవిధంగా ఆయనకు పార్టీలో సముచిత స్థానం ఇవ్వడమే కాకుండా నెల్లూరు నగర వైఎస్‌ఆర్సిపి దివ్యాంగుల కమిటీ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం వైఎస్‌ఆర్సిపిలో చేరిన రింగ్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలకు, నెల్లూరు రూరల్ లో జరుగుతున్న అభివద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్‌సిపిలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపునకు అన్ని విధాల సహకారం అందించి అందర్నీ కలుపుకొని అహర్నిశలు కష్టపడి పని చేస్తామన్నారు. వైఎస్‌ఆర్సిపిలో చేరేందుకు సహకరించిన నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, జిల్లా వైఎస్‌ఆర్సిపి యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, తనకు అండగా ఉన్న అభిమానులకు, శ్రేయోభిలాషులకు, తనను నమ్మి చేరిన మిత్ర బందానికి రింగ్ రియాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబీనా, వైఎస్‌ఆర్సిపి నాయకులు మల్లు సుధాకర్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, ఇక్బాల్ భాయ్, వై శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ సూరిబాబు టీవీఎస్ కమల్, వినోద్ కుమార్ రెడ్డి, అమర్నాథ్, మాదా బాబు, పఠాన్ అస్లాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్జీలు పరిశీలిస్తున్న జెసి

కలువాయిలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-కలువాయి

మండల కేంద్రమైన రెవెన్యూ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్య లు పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సు లను నిర్వహిస్తుందని వెంకటగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చెప్పారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ కుర్మా నాథ్ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో నేదురుమల్లి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి భూ సమస్యలపై ప్రజలు జేసీకి అర్జీలిచ్చారు. ఈ సందర్భంగా కొన్ని సమస్య లను జేసి అక్కడికక్క డే పరిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్య లు పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లా అధికారులందరు ప్రజల సమస్య లు తెలుసుకొని పరిష్కారిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు నేదురుమల్లికి పూలబొకేలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అనీల్ కుమార్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా, ఆత్మకూరు ఆర్‌డిఓ మధులత, కలువాయి డిప్యూటీ తహశీల్దార్ మంజుల, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

వైఎస్‌ఆర్ ఆసరా చెక్కు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైఎస్‌ఆర్ ఆసరా 4వ విడత చెక్కు అందజేసి సంబరాలు కార్యక్రమాన్ని శనివారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 4 విడతలుగా ఆసరా పథకం ద్వారా 78,94 లక్షల అక్క చెల్లెమ్మలకు రూ.25,571 కోట్ల చెక్కులను మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొదుపు మహిళా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణాల మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వమే తీర్చే విధంగా వైఎస్‌ఆర్ ఆసరా పథకాన్ని చేపట్టారన్నారు. అందులో భాగంగా 4వ విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా రూ.25,571 కోట్ల ఆర్థిక సహాయం మంజూరుకు మంగళవారం శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా బోగోలు మండలానికి సంబంధించి 4వ విడత 750 డ్వాక్రా సంఘాలకు 5.56కోట్ల రూపాయలు వారి డ్వాక్రా మహిళల పొదుపు ఖాతాల్లో జమ చేసినట్లు, పాత బకాయిలు అన్నీ కూడా వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు అన్ని ఆర్థికంగా బలోపేతమై వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ప్రతిఒక్క మహిళ కూడా వారు పొదుపు చేసుకున్నందుకు ఆ సంఘాల ద్వారా మంచి రేటింగ్ కూడా జరిగి బ్యాంకు నుండి మరింత ఎక్కువగా రుణ సదుపాయం పొందే అవకాశం ఉందన్నారు. సంఘాలు నిర్వహించే యూనిట్లు అన్ని కూడా నిలదొక్కుకొని మరింత ఆదాయం చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం వైఎస్‌ఆర్ ఆసరా నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ హేమంత్ బాబు, ఎంపిడిఒ సుబ్బారావు, ఎస్ఐ శేఖర్ బాబు, ఎపిఎం నాగమణిగారు, జెడ్పిటిసి మద్దిబోయిన కీర్తన, మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, సర్పంచ్ పందిపాటి అనిత, ఎంపీపీ మేకల సుజాత, పద్మమ్మ నాయకులు, మేకల శ్రీను, సుందర్ రాజ్, మల్లారెడ్డి, రమణయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

మత్స్యకారుల అభివృద్ధే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం, అభివద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సమీపంలోని స్వర్ణాల చెరువులో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఐదు లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఆదాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల సంక్షేమం కోసం చేపడుతున్న పలు అభివద్ధి పథకాలను ఆయన వివరించారు. చెరువులు వాగులు, వంకలు తదితర ప్రాంతాల్లో ప్రధానంగా గిరిజనులు చేపల వత్తిపై ఆధారపడి ఉన్నారన్నారు. మీనోత్సవంలో భాగంగా చేప పిల్లలను వదలడం ద్వారా మత్స్యకారులకు ఉపాధి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, ,నగర మేయర్ పోట్లూరు స్రవంతి, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి,నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ ప్రసన్న

'రాష్ట్రానికి శాశ్వత సిఎం జగనే'

ప్రజాశక్తి-కోవూరు

మహిళల ఆశీర్వాదం ప్రజల దీవెనలు ఉన్నంత వరకు ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం, పడుగుపాడు పంచాయతీలోని రుక్మిణి కళ్యాణ మండపంలో శనివారం ఆసరా నాల్గవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నా మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా కరోనా మహమ్మారి సమయంలో సైతం ఏ పథకం కూడా ఆపకుండా అందజేసిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. గతంలో ఈ రాష్ట్రాన్ని వరి పాలించిన చంద్రబాబు నాయుడు పొదుపు మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చకపోతే పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా పొదుపు గ్రూపుల ఖాతాలో కోట్లాది రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో 45,46 పొదుపు సంఘాల్లోని మహిళలకు 448 కోట్లు ఆరినథఖ భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. కేవలం కోవూరు మండలంలో 897 పొదుపు గ్రూపులకు ఈ నాలుగు విడతల్లో 27కోట్ల 15 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. మహిళల ఆర్థికాభివద్ధికి దష్టి పెట్టిన ఏకైక ప్రభుత్వం తమదే అన్నారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, వినూత్నంగా గారడి చేసే వారు మీ ముందుకు వస్తారని, వారు చెప్పే మాయమాటలను నమ్మవద్దన్నారు.

జగన్మోహన్రెడ్డిని ఓడించాలనే చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఇంకా అనేక మంది బీజేపీతో కాంగ్రెస్తో మంతనాలు చేస్తున్నారన్నారు. అందరూ ఏకమైనా జగన్మోహన్రెడ్డిని ఏమీ చేయలేదన్నారు. ప్రజల ఆశీర్వాదం, భగవంతుని ఆశీస్సులు, ప్రజల అండదండలు జగన్మోహన్రెడ్డికే ఉన్నాయని, మరలా ఈ రాష్ట్రానికి ఆయనే ముఖ్యమంత్రి అన్నారు. రానున్న ఎన్నికల్లో లోకసభకు పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను ప్రజలు, మహిళలు ఆశీర్వదించాలన్నారు.

కార్యక్రమంలో ఏపీ పశు గణాభివద్ధి సంస్థ చైర్మన్ విజయకుమార్. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఎఎంసి చైర్మన్ రాధాకష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, నాగార్జున' కన్స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్యం కొసమే 'పల్లెనిద్ర'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజా చైతన్యం కోసమే 'పల్లెనిద్ర' పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జనసేన కోవూరు కేర్ టేకర్ గుడి హరికుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చేపట్టిన పాదయాత్ర పల్లెనిద్ర రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా రావూరు, కొమరిక, గంగపట్నం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు, టిడిపి నాయకులు శాలువాలతో సత్కరించి హరికుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు ఓటు విలువ తెలియజేస్తూ తమ సమస్యలు అడిగి తెలుసుకుంటూ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. తమ దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని వాటిపై త్వరలోనే పరిష్కార దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గుండాల కృష్ణారెడ్డి, జనార్ధన్ గౌడ్, మల్లికార్జున, మాధవరెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాలికల కబడ్డీ విజేత జట్టులకు సన్మానం

ప్రజాశక్తి-కొడవలూరు

ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం డిఎల్ఎన్ఆర్ స్కూల్ గ్రౌండ్లో ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలలో కొడవలూరు మండలం నుంచి పెమ్మారెడ్డి పాలెం బాలికల జట్టు పాల్గొంది. ఈ జట్టు బాలికల విభాగంలో విజేతలుగా నిలిచిన జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బాలికల జట్టు సభ్యులను ఆ గ్రామ సర్పంచ్ వల్పా పురం నవీన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పంచాయతీ పరిధిలోని బాలికల కబడ్డీ జట్టు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవ్వడం అభినందనీయమన్నారు. వీరిని మరింత ప్రోత్సాహించేందుకు తమ వంతు సహకారమందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెందాటి సుధాకర్, పంచాయతీ కార్యదర్శిలు బత్తల మధుసూదన్, శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

జనసేనలోకి పలువురు చేరికలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ శ్రామిక నగర్‌లోని గిరిజనులపై జరుగుతున్న దాడులను దౌర్జన్యాలను వ్యతిరేకించి వారికి అండగా నిలబడిన వీర మహిళ నాగరత్నం స్ఫూర్తి తో గిరిజన కుటుంబాలు శనివారం జనసేన పార్టీలో చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి సాధరం గా పార్టీలోకి జనసేన జాతీయం మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ స్వాగతించారు.అన్ని వర్గాలకి న్యాయం జరగాలని పోరాడే పవన్ కళ్యాణ్ జనసేన వీరమహిళలు, నాయకులు పీడించబడుతున్న వర్గాల వారికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని వారిని ప్రశంసించారు.కార్యక్రమంలో జనసేన జాతీయ మీడియా ప్రతినిధి అజయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, వీర మహిళ నాగరత్నంతో పాటు సీనియర్ నాయకులు ఏటూరు రవి, కష్ణారెడ్డి, నందిని యాదవ్, భారతి, సుబ్బమ్మ, అపర్ణ, హాసినా, రేణుక, కష్ణవేణి భారతి, కస్తూరి, శ్రీహరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి నారాణను సన్మానిస్తున్న దృశ్యం

సింహపురి అభివృద్ధి ప్రదాత నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు అభివృద్ధి మాజీ మంత్రి పొంగూరు నారాయణతోనే సాధ్యమని రచయిత మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం నెల్లూరు లోని నారాయణ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ అందరినీ ప్రేమతో పలకరించే నారాయణ విద్యాదాతగా, వైద్యదాతగా జిల్లా లోనే కాకుండా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. అటువంటి నాయకులు సమాజానికి అవసరమని వివరించారు. అనంతరం పొంగూరు నారాయణను సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నరసింహ రావు, బొమ్మయ్య, నారా సుబ్రమనేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

'రా కదలిరా'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఆదేశాల మేరకు ఈ నెల 28 తేది ఆదివారం రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు లో నిర్వహిస్తున్న రా కదలి రా కార్యక్రమానికి మండల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు తరలి రావాలని మండల టిడిపి సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చింతల శ్రీనువాసులు మాట్లాడుతూ 28వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటలకు రా కదలిరా కార్యక్రమంలో భాగంగా నెల్లూరు వెళ్లుటకు మండలం లోని బసినేనిపల్లి సెంటర్ కు ఉదయం 7 గంటలకల్లా రావాలని పిలుపునిచ్చారు.